2024(1) THCR

**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్**

**గౌరవనీయ న్యాయమూర్తి కె. సురేందర్,**

**క్రిమినల్ పిటిషన్ No.1046/2018**

**తీర్పు తేదీ 04-01-2024**

**కొండ శ్రీనివాస్ మరియు ఇతరులు**

**వర్సెస్**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మరియు ఇంకొకరు**

**పిటిషనర్ల తరపు న్యాయవాది : శ్రీ ఏ. ప్రభాకర్ రావు**

**ప్రతివాది నెం.1 తరపు న్యాయవాది : అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్**

**ప్రతివాది నెం.2 తరపు న్యాయవాది : శ్రీ టి.పి ఆచార్య**

**ఉత్తర్వు:**

1. వరంగల్, ఆరవ అదనపు జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు లోని C.C.No.159/2017 ప్రకారం, పిటిషనర్లు /A1 నుండి 4 మరియు 6 ల పై IPC లోని సెక్షన్. 420,468,471 మరియు 406 నేరాలకు పర్యవసానంగా ఉన్న చర్యలను రద్దు చేయడానికి ఈ క్రిమినల్ పిటిషన్ దాఖలు చేయబడింది.

2. రెండో ప్రతివాది ఈ క్రింధివిధంగా ఫిర్యాదు చేశారు. తన భర్త కొండా లింగ మూర్తికి కొండా శ్రీనివాస్ ( A1), కొండా కృష్ణమూర్తి (నిందితుడు కాదు) అనే ఇద్దరు సోదరులు మరియు బూర స్వాతి ( A 3), కొండశ్రీలక్ష్మి ( A 4)/ అనే ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. A2 అతని తల్లి వీరికి

Ac.2.23 గుంటల విస్తీర్ణంలో కుటుంబ ఆస్తి ఉంది. అయితే A1 తండ్రి చనిపోయినప్పటికి ఆస్తులు పంపిణీ జరుగలేదు. తేదీ 25.06.2014న నిందితుడు నె o.1, Ac.2.23 gts విస్తీర్ణంగల భూమి నుండి, Ac. 0.35 గుంటల భూమిని వేరు చేసి నకిలీ పాస్ పుస్తకం సృష్టించి , A1 యొక్క తల్లి అయిన A2 మరియు సోదరీమణులు A3 మరియు A4 సహాయంతో ఆ 0.35 గుంటలను రూ.13,13,000/– లకు A9 కు అమ్మారు. ఈ అమ్మకం గురించి తెలుసుకున్న ఫిర్యాదుదారుడు డాక్యుమెంట్లు తీసుకున్నాడు , తద్వారా నకిలీ పట్టా పత్రాలు , నకిలీ పాసుపుస్తకాలు తయారు చేసి , ఉమ్మడి ఆస్తి అయిన భూమిని నకిలీ పత్రాల ఆధారంగా A1 విక్రయించాడని , దీనిపై విచారణ కోరుతూ ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేశాడు.

3. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు నిందితులు 1 నుండి 12 లకు వ్యతిరేకంగా చార్జ్ షీట్ దాఖలు చేశారు. A1 నుంచి A5 లు నకిలీ పత్రాలు సృష్టించి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడ్డారని చార్జిషీట్ లో ఆరోపించారు. A9 యొక్క సేల్ డీడ్ లో సాక్షులుగా A6, A7 లు ఉన్నారు , తేదీ 25.06.2014 న మిగిలిన Ac.1.28 గుంటల భూమిని A10, A11లకు విక్రయించారు. ఈ లావాదేవీకి A7, A8 సాక్షులుగా ధ్రువీకరించారు.

4. పిటిషనర్ల తరపు న్యాయవాది ఈ ఆరోపణలపై తన వాదనలు వినిపిస్తూ , ఫిర్యాదుదారు యొక్క భర్త మరియు A1 యొక్క సోదరుడు అయిన కొండా లింగమూర్తి 08.10.2014న ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు. ఈ ఫిర్యాదు S R No.5416/2014 గా నమోదు చేయబడింది. 21.01.2015 నాటి ఉత్తర్వు ద్వారా వరంగల్ లోని ఆరవ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ నిందితులపై చర్యలు తీసుకోవడానికి ఎలాంటి ఆధారం లేనందున ఈ ఫిర్యాదును కొట్టివేశారు. ఈ తీర్పును సవాలు చేస్తూ సెషన్స్ కోర్ట్ ముందు Crl.R.P.No.35/2015 దాఖలు చేయబడింది. ఈ రివిజన్ పిటిషన్ పెండింగ్ లో ఉండగానే కొండ లింగమూర్తి యొక్క భార్య అయిన రెండవ ప్రతివాది ఇదే అమ్మకం గురించి ఫిర్యాధు చేసింది , దీంతో ఆరవ JFCM కోర్ట్ , వరంగల్ ఈ

ఫిర్యాదు ను నిర్వహించదగినది కాదని కొట్టివేసింది. 28 .08.2015 తేదీ న ప్రస్తుత ఫిర్యాదు నమోదు చేయబడింది. తేదీ 21.01.2015 న ఫిర్యాదు కొట్టివేయబడింది మరియు ఫిర్యాదు కొట్టి వేత ఉత్తర్వును సెషన్స్ జడ్జ్ ఉత్తర్వు ద్వారా తేదీ 14.12.2017 న రూఢీ చేశారు. ఈ రివిజన్ పెండింగ్ లో ఉండగానే తేదీ 05.04.2016 న పోలీసులు చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఒకే లావాదేవీలపై రెండు ఫిర్యాదులు ఉండకూడదు మరియు వివాదాలు పూర్తిగా సివిల్ స్వభావాన్ని కలిగి ఉంటాయని వాదించారు.

5. మరోవైపు 2వ ప్రతివాది / ఫిర్యాదుదారుడు తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ , పట్టా నెం.674, పాస్ బుక్ నెం .81864 మరియు పట్టా నెం .675, పాస్ బుక్ నెం .81862 ల యొక్క నకిలీ సృష్టి గురించి గత ఫిర్యాదులో పేర్కొనలేదని అన్నారు. ఈ రెండు పట్టాలు వరంగల్ మండల తహశీల్దార్ గారిచే ధృవీకరించబడినవి. అయితే , సమాచార హక్కు చట్టం కింద దాఖలు చేసిన దరఖాస్తుపై తేదీ24.07.2015న తహసీల్దార్ కార్యాలయం, వరంగల్ మండలం తనిఖీ సమయంలో 1-బి ఫారం 7,17 రికార్డులలో ఈ పట్టా పాస్ పుస్తకాల వివరాలు అందుబాటులో లేవని పేర్కొంటూ సమాధానం ఇచ్చింది. పాస్ పుస్తకాలకు సంబంధించి భర్త గతంలో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనలేదు కాబట్టి, ప్రస్తుత ఫిర్యాదును కొనసాగించవచ్చునని మరియు పత్రాలను ఫోర్జరీ చేసినందుకు నిందితులను విచారించాల్సి ఉంటుందని ఫిర్యాది తరపు న్యాయవాది పేర్కొన్నారు.

6. 2వ ప్రతివాది భర్త ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా , సోదరుల మరియు కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు ఉన్నాయని, వాటి తీర్పులు పెండింగ్ లో ఉన్నాయని మేజిస్ట్రేట్ అభిప్రాయ పడ్డారు. A5 మరియు కొండా లింగయ్య వారసులు దాఖలు చేసిన A.S.No.279/2009 లోని ASMP.No 1051/2007 లో తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ భూమిని అన్యాక్రాంతం చేయొద్దని హైకోర్టు ఇంజంక్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ ఆ భూమిని అన్యాక్రాంతం చేస్తే AS No.279/2007 హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను ఉల్లంఘించినట్లే అవుతుంది. అంతేకాక ,

అటువంటి లావాదేవీలకు సంబందించిన డాక్యుమెంట్లను రద్దు చేయాలని లేదా డాక్యుమెంట్లు చెల్లుబాటు కావని కూడా సంబంధిత బాధితులు డిక్లరేషన్ ను కోరాల్సి ఉంటుంది.

7. O.S.16/2000 యొక్క విభజన దావా( partition suit) కు సంబంధించి చట్టపరమైన వారసుల మధ్య వివాదాలు ఉన్నాయని క్రిమినల్ రివిజన్ దరఖాస్తులో సెషన్స్ జడ్జి అభిప్రాయ పడ్డారు. ఈ దావాలోని ఉత్తర్వులతో విభేదించి A.S నెం. 279/ 2007 దాఖలు చేశారు. దావా భూమికి సంబంధించిన సేల్ డీడ్ , అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జీపీఏ , రిజిస్టర్డ్ జీపీఏ, తేదీ 12-06-2014, అన్నింటిని A5 అమలు చేసినట్లు సెషన్స్ జడ్జి నిర్ధారణకు వచ్చారు. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు చట్టబద్ధమైన వారసులు ఆ భూమిని అన్యాక్రాంతం చేయొద్దని హైకోర్టు ఆదేశించింది. A1 నుంచి A5 లు అమలు చేసిన డాక్యుమెంట్లను రద్దు చేయాలని కోరుతూ పార్టీలు హైకోర్టు లేదా సివిల్ కోర్టును ఆశ్రయించి ఉండాల్సిందని మేజిస్ట్రేట్ అభిప్రాయంతో సెషన్స్ జడ్జి ఏకీభవించారు.

8. ఇందులో పిటిషనర్ చేసిన భూముల అమ్మకానికి సంబంధించి 2వ ప్రతివాది చేసిన ఆరోపణను ఇప్పటికే రెండో ప్రతివాది భర్త మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలు చేశారు. 14.12.2017న నిర్ణయించిన క్రిమినల్ రివిజన్ పిటిషన్ నెం.35/2015 లోని ఉత్తర్వులను చదివితే , రెండో ప్రతివాది దాఖలు చేసిన ఫిర్యాదు , తదనంతర ఛార్జిషీట్ కు సంబంధించిన విషయాలు సెషన్స్ జడ్జి దృష్టికి తీసుకురాలేదు.

9. తేదీ 12.06.2014 నాటి రిజిస్టర్డ్ రెండు సేల్ డీడ్స్ , మరియు ASMP No. 1051/2007 లో ఈ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రెండో ప్రతివాది భర్త వేసిన కేసులో దాఖలు చేశారు.

10. రిజిస్టర్ చేయబడిన సేల్ డీడ్ లు ఇప్పటికే ప్రైవేట్ ఫిర్యాదులో దాఖలు చేయబడ్డాయి , మేజిస్ట్రేట్ మరియు సెషన్స్ జడ్జి ద్వారా కూడా పరిగణనలోకి తీసుకోబడ్డాయి. రెండో ప్రతివాది భర్త దాఖలు చేసిన ఫిర్యాదుపై విచారణ సందర్భంగా అవే ఆరోపణలపై ఒకే లావాదేవీలకు సంబంధించి

వేర్వేరుగా ఫిర్యాదు చేయడం కుదరదు. రెండో ప్రతివాది తన భర్త కోర్టులో క్రిమినల్ ఫిర్యాదు చేశారని, దాని విచారణ పెండింగ్ లో ఉందన్న విషయాన్ని, ఆమె ఫిర్యాదు దాఖలు చేసే సమయంలో దాచిపెట్టారు. అదే లావాదేవీలకు సంబంధించి , భర్త సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేయడం ద్వారా ప్రైవేట్ ఫిర్యాదును కొనసాగిస్తున్నారు. రెండో ప్రతివాది భర్త ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించి సెషన్స్ జడ్జి ముందు పెండింగ్ లో ఉన్న తీర్పును పోలీసులు కూడా విచారణ సందర్భంగా ప్రస్తావించలేదు.

11. మోసం నేరాన్ని ఆకర్షించడానికి , మోసపూరిత చర్య ఉండాలి. అలా మోసపోయిన వ్యక్తి మోసపూరిత చర్య ద్వారా ప్రేరేపించబడిన ఆస్తిని డెలివరీ చేసి ఉండాలి. IPC సెక్షన్ 468 కింద నేరాన్ని ఆకర్షించడానికి , ఒక వ్యక్తి నష్టం కలిగించడం లేదా ఏదైనా క్లెయిమ్ కు మద్దతు ఇవ్వడం లేదా మోసం చేయాలనే ఉద్దేశ్యంతో తప్పుడు పత్రాలు చేసి ఉండాలి. IPC యొక్క సెక్షన్ 471 అనేది ఒక మోసపూరితమైన, నిజాయితీ లేని ఉద్దేశ్యంతో పత్రం యొక్క అబద్ధం గురించి అవగాహన కలిగి ఉండి కూడా కల్పిత పత్రాన్ని ఉపయోగించడం.

12. ఈ కేసులోని వివాదాలు కుటుంబ ఉమ్మడి ఆస్తికి సంబంధించినవని. ఆస్తిని అన్యాక్రాంతం చేయకుండా ఈ కోర్టు ఆంక్షలు విధించింది. అప్పీలు ఫలితానికి లోబడి ఈ కోర్టు జారీ చేసిన నిర్బంధ ఉత్తర్వుల కారణంగా ఏవైనా విభేదాలు ఉంటే అవి చెల్లుబాటు కావు. మేజిస్ట్రేట్ మరియు సెషన్స్ జడ్జి ఇప్పటికే అభిప్రాయపడిట్లుగా , 25.06.2014 నాటి విక్రయ లావాదేవీలు , ఒకే రోజున రెండు వేర్వేరు సేల్ డీడ్‌ల కింద సబ్జెక్ట్ భూమిని విక్రయించినందుకు , 2వ ప్రతివాది మరియు ఆమె భర్త పైన పేర్కొన్న పత్రాలను రద్దు కొరకు చర్యలు తీసుకోవలసియుండెను.

13. రెండు వేర్వేరు ఫిర్యాదులు దాఖలు చేయబడ్డాయనే విషయం రెండవ ప్రతివాదికి , ఆమె భర్తకు

పెండింగ్ విషయం ప్రస్తావించలేదు. అదే విధంగా రెండో ప్రతివాది భర్త కూడా ఇదే విక్రయ లావాదేవీలపై భార్య దాఖలు చేసిన క్రిమినల్ ఫిర్యాదును సెషన్స్ జడ్జి దృష్టికి తీసుకురాలేదు.

14. దస్తావేజులో పేర్కొన్న పట్టా పాసుపుస్తకాల నంబర్లను రెండో ప్రతివాది భర్త ఫిర్యాదులో పేర్కొనలేదని, ఈ కారణంగా విడిగా ఫిర్యాదులు చేయవచ్చని రెండో ప్రతివాది తరఫు న్యాయవాది చేసిన వాదన సరికాదు. 2వ ప్రతివాది భర్త దాఖలు చేసిన క్రిమినల్ ఫిర్యాదుకు మూలమైన అమ్మకపు పత్రాలను మేజిస్ట్రేట్ మరియు సెషన్స్ కోర్టు పరిగణనలోకి తీసుకున్నప్పుడు , సేల్ డీడ్ లలో పేర్కొన్న పాసు పుస్తకాల సంఖ్యలు తప్పుగా ఉన్నాయనే కారణంతో విడిగా ఫిర్యాదు చేయడం సమంజసం కాదు.

15. సెషన్స్ కోర్టు ముందు ఉన్న మెటీరియల్ సమాచారాన్ని మరియు పోలీసు ముందు వేసిన ఫిర్యాదును కప్పి పుచ్చినందుకు మరియు శిక్షార్హమైన అంశాలు అగుపించనందున , ఈ కోర్టు పిటిషనర్లపై విచారణను రద్దు చేయడానికి మొగ్గు చూపుతుంది.

16. ఫలితంగా, వరంగల్, ఆరవ అదనపు జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు లోని C.C.No.159/2017లో పిటిషనర్లు/A1 నుండి A4 & A6 లకు వ్యతిరేమైన ప్రొసీడింగ్స్ రద్దు చేస్తూ ఆదేశాలు ఇవ్వటం జరిగింది.

17. తద్వారా క్రిమినల్ పిటిషన్ అనుమతించబడింది.